




# కరపత్రం

SINCE 2014

సోమవారం ఫిబ్రవరి 10 2025 | సంపుటి :0 | సంచిక : 119 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


# రాజ్యాంగ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి..

## దక్షిణాది ఏకం కావాలి..



- దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా రాజ్యాంగ హక్కుల కోసం పోరాడాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
- మోదీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని విమర్శించారు.
- "వన్ నేషన్, వన్ ఎలక్షన్" డీలిమిటేషన్ మోదీ ఎజెండా అని పేర్కొన్నారు.
- తెలంగాణ 1 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా ముందుకు సాగుతుందని చెప్పారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల్లో 1.82 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించిందని వివరించారు.
- తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు.

తిరువనంతపురం డెస్క్:

కేరళలోని తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.మోదీ ప్రభుత్వం దక్షిణాది రాష్టాలపై వివక్ష చూపుతోందని, రాజ్యాంగ బద్ధంగా మనకు రావాల్సిన హక్కులు సాధించు కునేందుకు పోరాడుదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ డీలిమిటేషన్ ఇది మోడీ ఎజెండాతో మోడీ ముందుకు సాగుతున్నారని అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని చెప్పాడు. పార్లమెంటు స్థానాలు తగ్గుతాయని అన్నారు. కేరళలో ఇవాళ జరిగిన మాతృభూమి ఇంటర్నేషన ల్ ఫెస్టివల్ లో ముఖ్యమంత్రి మాట్లాడారు.దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించడం పల్ల పార్లమెంటు స్థానాలకు గండిపడే ప్రమాదం ఉందని అవేదన వ్యక్తం చేశారు. దీనిపై దక్షిణాది రాష్ట్రాలు గళం విప్పాలిసిన సమయం వచ్చిందని అన్నారు. తెలంగాణ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతోందని, 1 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా కార్యా చరణ ప్రారంభించిందని చెప్పాడంతో దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు పదేండ్లు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం 25 వేల కోట్ల పెట్టుబడులే తెచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలల వ్యవధిలో 1.82 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందన్నారు.

మిగతాద్ది 2 లో



## గ్యారెంటీలలోనే కాంగ్రెస్ సమాధి గ్యారెంట

సిద్దిపేట:

సన్నవడ్లు అమ్ముకున్న రైతులకు రెండు నెలలైనా బోనస్ డబ్బులు ఇవ్వడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.ఈ విషయమై హరీశ్‌రావు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆదివారం(ఫిబ్రవరి 9) బహిరంగ లేఖ రాశారు. 'అన్ని పంటలకు బోనస్ అన్న మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం బోగస్ చేసింది. రూ2 లక్షల రుణమాఫీ,రైతు భరోసాను మోసం చేశారు.వరంగల్ రైతు డిక్లరేషన్‌ను తుంగులో తొక్కారు.

## మరణంలోనూ ఐదుగురికి ప్రాణం పోసిన డాక్టరమ్మ

హైదరాబాద్:

రోడ్డు ప్రమాదంలో తాను మరణించినా.. ఐదుగురికి కొత్త జీవితాన్ని ప్రసాదించింది ఆ డాక్టరమ్మ. కన్న కుమార్తెను కోల్పోయిన పుట్టెడు దుఖఃలో కూడా అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చి ఔదార్యం చాటుకున్నారు ఆమె కుటుంబ సభ్యులు.



2 లో



## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి

2లో..



## ఉప ఎన్నిక వస్తే పారిపోను.. పోరాడతా: కడియం శ్రీహరి




మిగతావి 2లో

## హైదరాబాద్‌లో మరోసారి హైడ్రా భారీ కూల్చివేతలు.. ఈసారి ఎక్కడంటే?

హైదరాబాద్ :

హైడ్రా దూకుడు పెంచింది.తమ ప్లాట్లలో ఫామ్‌హౌస్ కట్టారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ వందల మంది బాధితులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ఆశ్రయించారు. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ బాధితుల సమస్యల్ని విన్నారు. బుల్డోజర్లతో రంగంలోకి దిగారు. అక్రమ నిర్మాణాల్ని తొలగించేస్తున్నారు.తాజాగా, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ కోహెడలో హైడ్రా భారీ కూల్చివేతలకు శ్రీకారం చుట్టింది. కోహెడ సర్వే నెంబర్ 951, 952లో 7.28 గుంటల భూమిని రియల్టర్ సంరెడ్డి బాల్‌రెడ్డి కబ్జా చేశాడు. కబ్జా చేసిన ప్లాట్లలో ఫాం హౌస్ నిర్మించాడు. దీంతో 170 మంది ప్లాట్ల యజమానులు హైడ్రాను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదుతో హైడ్రా రంగంలోకి దిగింది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చి వేతలకు ఉపక్రమించింది.

# సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి కేటీఆర్



- కులగణనలో 5.5% జనాభాను తగ్గించినట్లు ఆరోపణ.
- దాదాపు 22 లక్షల మంది బీసీలను లెక్కలో చూపలేదని విమర్శ.
- కులగణనను పూర్తిగా తప్పుల తడకగా అభివర్ణించారు.
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ కూడా కులగణనను చిత్తుకాగితం అంటూ తగులబెట్టిన విషయం ప్రస్తావన.
- బీసీ డిక్లరేషన్‌లో చెప్పినట్లు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని సూచన.
- ఈ ప్రక్రియలో బీఆర్ఎస్ పార్టీ కూడా చొరవ తీసుకుంటుందని హామీ.
- ఈ ప్రక్రియలో బీఆర్ఎస్ పార్టీ కూడా చొరవ తీసుకుంటుందని హామీ.

హైదరాబాద్:

భారాసకు చెందిన బీసీ ముఖ్యనేతలతో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలతో చర్చించారు. బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధన తదితర అంశాలపై సమీక్ష జరిపారు. బీసీ సంబంధిత అంశాలపై కార్యాచరణను భారాస పార్టీ త్వరలోనే ప్రకటిస్తుందని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు.

2లో..

# సంపాదకీయం

## కాలం కడలిలో ఒప్పంద కార్మిక స్త్రీలు

'ఎక్కడికి పోవాలో తెలియక ఫిజీకి వెళ్లారు. ఎన్నో మూగజీవాల మాదిరిగా వారిని తోటలకు కేటాయించారు. ఇచ్చిన పని సంతృప్తికరంగా చేయకపోతే, వారిని తిట్టడం, కొట్టడం, జరిమానా వేయడం, జైలుకు పంపడం జరుగుతోంది. తోటల జీవితం వారి ప్రవర్తనను వారి ఆకారాల్ని సైతం మారుస్తోంది. కొందరు నలిగిపోయి, పగిలిన హృదయంతో, మరికొందరు నీరసంగా, మరికొందరు కఠినంగా చెడుగా తయారవుతున్నారు. ఒప్పంద స్త్రీలు వారి పని ముగించుకొని తిరిగి వెళ్తున్నప్పుడు, మొదటిసారి నేను చూసిన దృశ్యాన్ని ఎన్నటికీ మరచిపోలేను. ఆ స్త్రీల ముఖాలు నన్ను వెంటాడుతున్నాయి' అని మెథడిస్ట్ మిషనరీ హన్నా డడ్లీ బాధపడ్డారు.బ్రిటిష్ సామ్రాజ్య చరిత్రలో బానిసత్వం ఏదో ఒక రూపంలో ఎక్కువ భాగం ఆఫ్రికా, కరేబియన్ దేశాలలోనే కొనసాగింది. అది ఒక సంస్థగా 1572–1834ల మధ్య, దాదాపు రెండున్నర శతాబ్దాలు నడిచింది. బానిసత్వం రద్దయాక దాదాపు 80 సంవత్సరాలు 1838–1917ల మధ్య, బ్రిటిష్ ప్రభుత్వ సమయంలో, ప్రపంచంలో 20 దేశాలకు, 13 లక్షల మంది ఒప్పంద కార్మికులుగా మనదేశం నుంచే పంపించబడ్డారు. ఒప్పంద కార్మికులుగా వెళ్లిన వారిలో పురుషులు, స్త్రీలు, పిల్లలు అందరూ ఉన్నారు. వారందరూ కనీసం అయిదేళ్లు అక్కడ చెరకు తోటల్లో పని చేసేందుకు ఒప్పందం మీద వెళ్లినవారు. సాధారణంగా తమ ఒప్పందాలను పూర్తి చేసి తిరిగి వెళ్లే ఒంటరి పురుషులనే తోటల యజమానులు, వ్యవసాయ కార్మికులుగా ఇష్టపడ్డారు. మొత్తం కుటుంబాల నియామకాలను కూడా వారు వ్యతిరేకించారు. మహిళా ఒప్పంద కార్మికులకు వ్యతిరేకంగా ఉండేవారు. ప్రధానంగా శారీరకంగా బలమైన స్త్రీ కార్మికుల కోసమే వెతికేవారు. తొలి రోజుల్లో కారణాలు ఏమైనప్పటికీ, కార్మికులుగా మహిళలు ఎంత ఉపయోగకరంగా ఉంటారనే దాని గురించి యజమానులు ఆందోళన చెందారు. వారి పనుల దృష్ట్యా, స్త్రీని ఒక ప్రమాదకారిగా కూడా భావించారు. ఎందుకంటే గర్భం, పిల్లలను కనడం మూలాన, తక్కువ ఉత్పాదకతకు వారు కారణం అవుతారని. అయినా కార్మిక శక్తిని 'స్థిరపరచడానికి' వారికి స్త్రీ అవసరం అయింది. ఏది ఏమైనా స్త్రీలు ఎవరైనా, ఏ పరిస్థితుల్లో ఉన్నా వారికి కావలసింది ఉత్పాదక కార్మికులు మాత్రమే.

ఒప్పంద కార్మికులందరిలోనూ స్త్రీల పాత్ర, ఎక్కువైనది ముఖ్యమైనది కూడానూ. ఉద్యోగిగా, భార్యగా, తల్లిగా, లేదా ఒంటరి మహిళగా, తోటలలో పని చేయడంతో పాటు ఇంటిపని కూడా చేసుకోవాలి. రోజంతా, అలా వారికి రెట్టింపు పని. అంతే కాకుండా తెలియని ప్రదేశంలో, కొత్త వాతావరణంలో, ఇంతకు ముందెన్నడూ తెలియని ఇతర ఒత్తిడులనూ అనుభవించాలి. ఒప్పంద కార్మికులలో చాలా మంది ఒంటరి మహిళలు, యువ వితంతువులు, యుక్తవయస్సులో ఉన్న బాలికలు, ఇతర నిరాశ్రయులైన మహిళలు వారి కుటుంబాలచేత విడిచిపెట్టబడ్డ వారు, లేదా వివిధ కారణాలతో వారే కుటుంబాల నుండి దూరమైనవారు. సాధారణంగా సామాజికంగా పితృస్వామ్య కట్టుబాట్ల మూలాన విడదీయబడ్డవారే అందులో ఎక్కువ. వారు ఒప్పంద మార్గాన్ని ఎంచుకున్నందుకు వివిధ కారణాలు ఉన్నాయి. కొంతమంది స్త్రీలకు, అది కొత్త జన్మ, కొత్త గుర్తింపును కోరుకునే ప్రయత్నం. ఇక్కడి వింత మనుషుల ప్రపంచం నుండి తప్పించుకునే మార్గం. వితంతువులు సతి నుండి తప్పించుకున్నారు, మరికొందరు బలవంతపు వివాహాల నుండి తప్పించుకున్నారు. సాంస్కృతిక అణచివేత, పితృస్వామ్యం, కుల ఆధారిత సమాజపు కట్టుబాట్ల నుండి తప్పించుకోవడానికి, భారతీయ స్త్రీలు మెరుగైన జీవితపు ఆశతో ఒప్పందాన్ని ఎన్నుకున్నారు. అయితే అది ఎవరికీ తెలియకుండా జరిగిన వ్యవహారం.దేశాంతర గమన డిపోలకు చేరిన దగ్గరనుంచి, ఇరుకైన చెక్క ఓడలలో ప్రయాణం మొదలుకొని, చేరినచోటవరకూ మహిళలు ఊహించలేని కష్టాలు, వేధింపులు సవాళ్లను ఎదుర్కొన్నారు భరించారు. చాలా మందికి, కాలా పానీగా పిలుచుకున్న పిచ్చి సముద్రమే వారు చూసిన మొదటి దృశ్యం. ఓడ కెప్టెన్, ఓడలో వైద్యుడు లేదా సిబ్బంది భారతీయులను దుర్భాషలాడడం అవమానించడం లాంటి అనేక ఉదంతాలు వెలుగుచూసాయి. మహిళలు, ముఖ్యంగా ఒంటరి మహిళలు, ఎలాంటి అవకాశం వారు తీసుకుంటారోనన్న భయంతో పయనించేవారు. ఓడ అధికారులు కోరిన ఒక నిర్దిష్ట పనిని నిర్వహించడానికి నిరాకరించినందుకు గొలుసులతో బంధించబడిన ఒక మహిళ గొలుసుల నుంచి బయటపడ్డాక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుంది. చాలా మంది యువతులు ఓడలో అలా అమానవీయమైన ప్రవర్తన, చిత్రహింసలు భరించలేక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మంచి భవిష్యత్తు కోసం వెతుకుతున్న ఆ యువతుల జీవితాలు క్రూరంగా ఆగిపోవడమే కాదు, అది ఒక దారుణమైన విషయంగా వారు చరిత్ర పుస్తకాల నుండి కూడా అదృశ్యమయ్యారు. వలస అధికారుల మనస్సులో, ఒప్పంద కార్మికులు ప్రత్యేకించి స్త్రీలు, కేవలం సరకులు లేదా వస్తువులు, సంఖ్యలుగా పరిగణించబడ్డారు తప్ప మానవులుగా కాదు. వారి దుర్బలత్వం తీవ్రంగా దుర్వినియోగమయింది. అలాంటి దాడులకు వ్యతిరేకంగా ఎలాంటి రక్షణా వారికి లేకుండా పోయింది.ఒప్పంద కార్మికులుగా చేరిన ప్రదేశంలో, జాత్యహంకారంతో పాటు స్త్రీవివక్షను కూడా స్త్రీలు భరించారు. స్త్రీల కొరత మూలంగా అనధికారిక బహుభార్యత్వ వ్యవస్థ, సాంప్రదాయ విలువలను సవాలు చేసి, మహిళలకు తప్పించుకోలేని పోటీని, తోటల పనులలో చాలా బలంగా అక్కడ ఉండింది. కానీ భార్య వైవాహిక విశ్వసనీయత ఆమె భర్తకు తప్పనిసరి కావడం, ఒక భార్య వ్యభిచారం చేసినట్లు అనుమానించినట్లయితే, అది క్రూరమైన పరిణామాలకు దారి తీసేది. తోటలలో పని చేసే పురుషుల అనాగరిక, రక్త దాహంతో కూడిన స్వభావానికి రుజువుగా 'భార్య' హత్యలతో, మహిళలు 'బహుళ అణచివేతలకు' గురయ్యారు. 'లైంగిక దోపిడీకి, అతి దోపిడీకి, స్వేచ్ఛ నిరాకరణ'కు, ఒప్పంద వ్యవస్థలో మహిళలు, విస్తృత స్థాయిలో బాధితులయారు. తోటల్లో పరిస్థితులు, స్త్రీలను పురుషుల మీద ఆధారపడేలా చేసాయి.మహిళా కార్మికులు తోట యజమానుల దోపిడీకీ సైతం గురయ్యారు. నివసించడానికి వారికి సరైన స్థలాలు లేవు. గర్భధారణ సమయంలో ఎటువంటి సెలవులూ లేవు. వారు పురుషుల గుడిసెలలో ఉండాలి లేదా వారి జీవన భాగస్వాములను మార్చుకోవాలి. అనేక సందర్భాల్లో వారు పునరుత్పత్తి రూపాలుగా భావించబడ్డారు. ఫిజీ, సురినామ్ మొదలైన దేశాల్లో కార్మికులు లైంగిక అసూయతో హత్యలు, భార్యను నరకడం, ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి కారణాలను చూపించిన సందర్భాలు అనేకం. చాలా అత్యాచారాలు, ఇతర రకాల లైంగిక బలవంతాలు జరుగుతున్నాయనే వాస్తవాన్ని, తోటల యజమానులు ఎన్నడూ అంగీకరించలేదు.మహిళలు చెరకు పొలాల్లో లేదా యూరోపియన్లకు గృహ కార్మికులుగా ఎక్కువ గంటలు పనిచేసేవారు. రోజుకు తొమ్మిది గంటలు ఉండాల్సిన వారి పని, రోజుకు పదమూడు గంటలకు పొడిగించారు. ముఖ్యంగా మహిళల పట్ల వారు కఠినంగా వ్యవహరించేవారు. చాలా మంది క్రైస్తవ మిషనరీలు, పగటి నుండి చీకటి పడే వరకు ఎక్కువ గంటలు చెరకు పొలాల్లో మహిళలు పని చేయడాన్ని తరచుగా ఖండిస్తూనే ఉండేవారు. పాలిచ్చే పిల్లలతో ఉన్నవారు 11 గంటల పాటు పొలాల్లో ఉంటున్నారని ఆధారాలు సమర్పించారు. స్త్రీలు ఎక్కువగా పని చేయలేరు అని వాదించినా, చెరకు పొలాల్లో ఎక్కువ గంటలు పని చేయడం, కలుపు తీయడం వల్ల వారిమీద హానికరమైన ప్రభావాన్ని కొందరు తప్పించుకోలేకపోయారు. అయినా అవేవీ యజమానుల మీద పనిచేసేవి కావు.గర్భిణీ స్త్రీలు ఏడు నెలల పాటు పని చేయడం కొనసాగించారు. ఆ తర్వాత మళ్లీ పనిని ప్రారంభించే వరకూ వారి రేషన్ నిలిపివేసేవారు. పని చేయలేని లేదా అనారోగ్యంతో ఉన్నవారికి కూడా రేషన్ నిరాకరించారు. సామాజిక%–%ఆర్థిక పరిస్థితులు కుటుంబ జీవితాన్ని అనిశ్చితంగా మార్చేవి. మహిళలు తరచుగా అన్నింటికీ బాధ్యులయేవారు.

# గ్యారెంటీలలోనే కాంగ్రెస్ సమాధి గ్యారెంట

మొదటిపేజీ తరువాయి

రుణమాఫీ,రైతు భరోసా,వడ్ల బోనస్ పైసలు కూడా ఇవ్వలేదు. ఇక రైతులు రెండో పంట ఎలా వేస్తారు.బోనస్ ఇంకా రూ. 432 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నారు. మాకు సంస్కారం ఉంది మీకు సంస్కారం లేదు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలు,ఉత్తర మాటలు అయ్యాయి.చేతకాని మాటలు ఎందుకు మాట్లాడతావు. పొద్దున లేస్తే బీఆర్ఎస్ పైన ఎందుకు మాట్లాడతావ్.కాంగ్రెస్ పార్టీకి ఎందుకు పాలాభిషేకం చేయాలి.రైతు కందులు పండిస్తే మూడు క్వింటాల్లే కొంటున్నారు. కంది రైతుల మీద ఎందుకు పగ మీకు.క్రాప్ బుకింగ్‌లో మిస్సయిన రైతులకు అనుమతి ఇవ్వండి.రేవంత్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుని డిమాండ్ చేస్తున్న రైతు పండించిన మొత్తం కందులను కొనుగోలు చేయడానికి ఆదేశాలు ఇవ్వాలి.విదేశాల నుంచి నూనెలను దిగుమతి చేసుకోవడం వలన విదేశీ మారక ద్రవ్యం తగ్గిపోతుంది. పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు.కాంగ్రెస్ కోతల ప్రభుత్వం. ఓ రైతుకు 31 గంటలకు భూమి ఉంటే రూ. 1650 మాత్రమే రైతు బంధు పడతదా.సీఎం ఇచ్చిన రూ 250 కోట్ల రూపాయల చెక్కు ఎందుకు పడడం లేదు.ఉత్తుత్తి చెక్కు ఇచ్చినవా.కొత్త పాస్ బుక్ వచ్చిన వాళ్లకు రైతుబంధు పడడం లేదు.ప్రభుత్వం మోసం చేసిందని అన్ని గ్రామాలలో మాట్లాడుకుంటున్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారు.తాను తవ్వుకున్న గ్యారంటీల సమాధిలోనే కాంగ్రెస్ సమాధి అవుతుంది.ఇక్కడ ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌ను గాలిలో కలపడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీది జగమంతా పాలన,కాంగ్రెస్ పార్టీది సగమంత పాలన.మాది అసలు పాలన మీది కొసరు పాలన.సంతృప్తి, సంక్షేమం బిఆర్ఎస్ పాలన,సంక్షోభం,అసంతృప్తి అసహనం కాంగ్రెస్ విధానం'అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

" కులగణనలో ఐదున్నర శాతం జనాభాను తగ్గించారు. దాదాపు 22 లక్షల మంది ఉన్న వారిని లేనట్లు చిత్రీకరించారు. జనాభాను తగ్గించడంపై సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి. కులగణన పూర్తిగా తప్పుల తడక. కులగణన చిత్తుకాగితంతో సమానమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగులబెట్టారు. బీసీలకు అన్యాయం చేసి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు. రిజర్వేషన్లు 42 శాతమని బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకోవాలి. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తారని భావించాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టాలి. గతంలో బీసీలకు 50శాతానికి పైగా రిజర్వేషన్లు ఇచ్చాం. అసెంబ్లీ, ఎంపీ, స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించాం" అని కేటీఆర్ అన్నారు. రీసర్వే చేసి సరైన లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. రీసర్వే విషయంలో భారాస కూడా చొరవ తీసుకుంటుందన్నారు.

## హైదరాబాద్‌లో మరోసారి హైడ్రా భారీ కూల్చివేతలు.. ఈసారి ఎక్కడంటే?

మొదటిపేజీ తరువాయి

**రంగనాథ్ వార్నింగ్**

మొన్నటికి మొన్న శంషాబాద్ మున్సిపాలిటీలో శుక్రవారం(ఫిబ్రవరి7) హైడ్రా కొరడా ఝులిపించింది. రోడ్డుపై అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన 39 హోర్డింగ్‌లను తొలగించింది. హోర్డింగ్‌లు ఏర్పాటు చేసిన యజమానులపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవలే హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. సంపత్ నగర్, ఊట్పల్లిలో అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కట్టిన నిర్మాణాలను, అలాగే రోడ్లపై అడ్డుగా కట్టిన నిర్మాణాలను తొలగించింది.సంపత్ నగర్‌లో ప్రభుత్వ భూముల్ని కబ్జా చేసి కొందరు అక్రమ కట్టడాలను నిర్మించారు. అలాగే ఊట్పల్లిలో రోడ్డుకు అడ్డంగా ఓ గేటును ఏర్పాటు చేశారు. వీటితో పాటు మరికొన్ని నిర్మాణాలను తొలగించే చర్యలు చేపట్టింది. ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువులు, పార్క్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హైడ్రా హెచ్చరికలు జారీ చేసింది.ఈ క్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. శంషాబాద్ మున్సిపాలిటీలో చెరువులు కుంటలు కూడా కబ్జా అయినట్లు తన దృష్టికి వచ్చిందని వాటి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మరణంలోనూ ఐదుగురికి ప్రాణం పోసిన డాక్టరమ్మ

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే.. ఎల్బీ నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ నంగి భూమిక నార్సింగ్ పీఎస్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయింది.జీవన్‌దాన్ ట్రస్ట్ చొరవతో డాక్టర్ నంగి భూమిక అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. దీంతో ఆమె లివర్, కిడ్నీలు, గుండె, లంగ్స్‌ను ఐదుగురికి అమర్చేందుకు వైద్యులు నిర్ణయించారు. పుట్టెడు దుఃఖంలోనూ ఔదార్యం చూపిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన డాక్టరమ్మ కుటుంబ సభ్యులకు సెల్యూట్ అంటూ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## ఉప ఎన్నిక వస్తే పారిపోను.. పోరాడతా: కడియం శ్రీహరి

మొదటిపేజీ తరువాయి

గత పదేళ్లలో భారాస ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. దిల్లీలో భాజపా గెలిస్తే ఇక్కడ కేటీఆర్ సంతోష పడుతున్నారన్నారు. భారాసతో స్నేహం చేయడమే ఆప్ ఓటమికి కారణమని చెప్పారు. దిల్లీలో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేస్తే అధికారంలోకి వచ్చేవని కడియం శ్రీహరి అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ కోర్టు పరిధిలో ఉందని.. దీనిపై వచ్చే తీర్పును శిరసావహిస్తానని కడియం శ్రీహరి చెప్పారు. ఉప ఎన్నిక వస్తే పారిపోనని.. నిలబడి పోరాడతానన్నారు. ఫిరాయింపులపై మాట్లాడే హక్కు భారాసకు లేదని.. ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించింది భారాసనే అని విమర్శించారు. ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన 18 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కడియం శ్రీహరి అన్నారు.

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి

మొదటిపేజీ తరువాయి

చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. శుక్రవారం ( ఫిబ్రవరి 9, 2025 ) పలువురు గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటికి వెళ్లి దాడి చేశారు. అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడి చేశారు దుండగులు. దీనిపై చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశామని తెలిపారు పోలీసులు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కొంతమంది వ్యక్తులు కోరారని.. అందుకు రంగరాజన్ నిరాకరించగా సదరు వ్యక్తుల తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని.. తనపైనా దాడి చేశారని రంగరాజన్ తెలిపారు. తమపై దాడికి పాల్పడ్డవారితో పాటు పరోక్షంగా వారికి సహకరించినవారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

## రాజ్యాంగ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి..

మొదటిపేజీ తరువాయి

తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సపోర్టు చేయకున్నా తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. హైదరాబాద్ ను క్లీనెస్ట్, సేఫెస్ట్, సిటీగా అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు కాలుష్య రహితంగా తీర్చి దిద్దడంలో భాగంగా మూడువేల ఈవీ బస్సులను కొనుగోలు చేశామని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామని, అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఆకర్షించగలిగామని అన్నారు.

**మూడు జోన్లుగా అభివృద్ధి**

తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం చెప్పారు. హైదరాబాద్ రిలేటెడ్ అర్బన్, సెమీ అర్బన్ జోన్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ చుట్టూ పలు జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణమవుతోందని.దానిని ఔటర్ రింగ్ రోడ్డుతో అమసంధానం చేస్తూ రేడియల్ రోడ్లను నిర్మిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిటిన్స్ ఫార్మా రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టామని... యువతలో ఉన్న నైపుణ్యాలను బయటికి తెచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేశామని సీఎం వివరించారు.

## స్కూల్ నుంచి అలస్యంగా వచ్చాడని, 14ఏళ్ల కొడుకుని కొట్టి చంపి కన్న తండ్రి!



పిల్లలను క్రమశిక్షణలో ఉంచేందుకు తల్లిదండ్రులు ప్రయత్నిస్తుంటారు. ఇందుకోసం సామ దాన దండోపాయాలను అనుసరిస్తుంటారు. కానీ ఒక్కొక్కసారి అలాంటి పద్ధతులు వికటిస్తుంటాయి. అయితే మద్యం మత్తులో చేసిన పని వికటించి ఓ తండ్రి కడుపు కోతను మిగుల్చుకున్నాడు. మద్య మత్తులో కన్న కొడుకును ఎందుకు కడతేర్చాడో తెలుసుకోవాలంటే ఏ స్టోరీ చదవాల్సిందే..! యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరేగూడెం గ్రామానికి చెందిన కట్టా సైదులు దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. ముగ్గురు పిల్లలను ఉన్నంతలో తమ పిల్లలను చదివించి పెద్ద చేయాలని భావించారు. పిల్లలను తమ స్థాయికి మించి ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. అయితే కొంతకాలంగా తండ్రి సైదులు మద్యానికి బానిస అయ్యాడు. నిత్యం మద్యం తాగిస్తూ కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడు.ఇదిలావుంటే చిన్న కొడుకు భాను(14) చౌటుప్పల్ లోని అన్న మెమోరియల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం(ఫిబ్రవరి 8) అన్న మెమోరియల్ స్కూల్ లో జరిగిన ఫేర్‌వెల్ పార్టీలో భాను కూడా పాల్గొన్నాడు. ఫేర్‌వెల్ పార్టీకి వెళ్లి రాత్రి ఆలస్యంగా ఇంటికి వచ్చాడు భాను. దీంతో మద్యం మత్తులో ఉన్న తండ్రి సైదులు ఆగ్రహంతో కొడుకు భానును చితకబాదాడు. భాను ఛాతిపై దెబ్బలు బలంగా తగలడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. వెంటనే ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. భానును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని చెప్పారు.పోస్టుమార్టం అవసరం లేదని మృత దేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు కూడా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తాను కొట్టిన దెబ్బలకు కొడుకు చనిపోయిన విషయాన్ని ఎవరికి చెప్ప వద్దని భార్యను కూడా సైదులు బెదిరించాడు. తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా భాను మృతదేహాన్ని ఖననం చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయితే, గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు అంత్యక్రియలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది.చివరికి భానును తండ్రి హతమార్చినట్లు నిర్ధారించారు. పోలీసులు భాను మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మద్యం మత్తులో తన చిన్న కొడుకుని తండ్రి సైదులు కడ తీర్చడం, మద్యం మత్తుకు నిండు జీవితాన్ని బలి చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పట్టభద్రులకు,ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి-ప్రణవ్..

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 9**

- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో 42 నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం.**
- **విద్యారంగ సమస్యలపై దృష్టి సారిస్తం..**
- **మెజారిటీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్ళడం ఖాయం.**
- **విద్యావేత్తగా సామాన్య ప్రజలకు సేవ..**



పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు.హుజరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజరాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు.విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు.54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలపై కృషి చేస్తా..నరేందర్ రెడ్డి..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కోరారు.ఎన్నో ఏళ్లుగా విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను



పరిష్కరిస్తానని,లైబ్రరీల విషయంలో ప్రణాళికతో ముందుకు వెళ్తానని అన్నారు.హుజురాబాద్ లైబ్రరీకి 70000 తో షెడ్డు వేయడం జరిగిందని,12 సంవత్సరాలుగా గురుకులాల్లో జరగని బదిలీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక జరిగినాయని ఇది రేవంత్ రెడ్డి పనితీరుకు నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీలకు తగినన్ని నిధులు కేటాయించడంతోపాటు విద్యా వ్యవస్థను చక్కదిద్దుతున్నారని అన్నారు.ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గుర్తు ఒకటో నెంబర్ పై వేసి ఆశీర్వదించాలని కోరారు.

# పి.ఆర్.యు.టి.ఎస్ 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

పంచాయతీరాజ్ ఉపాధ్యాయల సంక్షేమం కొరకు సామల యాదగిరి గారు స్థాపించిన పి.ఆర్.యు.టీ.ఎస్ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు జీరో వన్ జీరో జీతాలు బదిలీలు, పదోన్నతుల లో కౌన్సిలింగ్ విధానం, హై స్కూల్ లలో ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పోస్టుల మంజూరి, మహిళ ఉపాధ్యాయులకు మెటర్నటీ చైల్డ్ కేర్, లీవులు మంజూరు చేయించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని వారు అన్నారు.ఈ సందర్భంగా చాలా సంవత్సరాలు పి ఆర్ టి యు కు సేవ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యనారాయణ, పైడిపల్లి సత్యనారాయణ రావు, దండే గంగాధర్, మోర గోవర్ధన్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏవిఎన్ రాజు, సురేఖ, జమున, కోగిల కృష్ణ, సత్యరాజ్, రవికుమార్, మహేష్, సంధి శ్రీనివాసరెడ్డి, కుంభాల శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజేష్, రత్నాకర్ రావు, దుబ్బయ్య, రాజగోపాల్, వాజిద్, వసంత, అనూజ, చందన, ప్రశాంతి, శ్రీదేవి, విద్యా దేవి, పద్మ, తరంగిణి తదితరులు పాల్గొన్నారు



# గీత కార్మికుడిని పరామర్శించిన సంజయ్ కుమార్..



**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 9**

ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి గాయాలైన గీతా కార్మికుడిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నట్లు బిసి ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం,శంకరపట్నం మండలం, ఎరడపల్లి గ్రామానికి చెందిన పంజాల చంద్రయ్య అను గీత కార్మికుడు తాడు చెట్టు నుంచి పడి గాయాల పలు కాగా అపస్మారక స్థితిలో ఉన్న తనను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చి వైద్య చికిత్సలు చేయించారని, చంద్రయ్య ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడని, పరామర్శించారు, ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించినట్లు సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు బొంగోని అభిలాష్, న్యాయవాది బొంగోని హరికృష్ణ, పోతునూరి నవీన్, దళిత సంఘం నాయకులు దేవునూరి భాస్కర్, బీసీ యువజన నాయకులు ఇజ్జగిరి కిట్టు, రమేష్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.


# దిగ్గజాలనీ డీ కొడుతున్న మొలంగూర్ గ్రామ వాసి,బీసీ యువ నాయకుడు జనార్ధన్....

**- పట్టభద్రుడు టిడిపి పార్లమెంట్ హడక్ కమిటీ సభ్యులు మోరె ప్రభాకర్..**

**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 9 న్యూస్**

దిగ్గజాలను ఢీకొడుతున్న మొలంగూర్ గ్రామ వాసి అయిన జనార్ధన్ అని పట్టభద్రుడు టిడిపి తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు కమిటీ సభ్యులు మోరె ప్రభాకర్ కొనియాడారు. పట్టబద్దుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న జనార్ధన్ ను ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకర పట్నం మండలం జనార్ధన్ స్వగ్రామంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభాకర్ మాట్లాడారు.మొలంగుర్ గ్రామం లో విద్యాభ్యాసం చేసిన జనార్ధన్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా నామినేషన్ వేసి మొదటి సారిగా మొలంగూర్ గ్రామానికి రావడం, క్లాసుమేట్, మిత్రుడు ఐన తెలుగు దేశం పార్టీ అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరె ప్రభాకర్ ను కలసి మద్దతు కోరడం జరిగిందని, అందుకు మిత్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థి ఐన జనార్దన్ ను సాదరంగా





ఆహ్వానించి, ఘనంగా సన్మానం చేసి ఒక మిత్రునిగా సపోర్ట్ చేస్తానని చెప్పడం జరిగింది. ఇక్కడి యువత ను కూడా కలిసి మద్దతుకోరడం అందుకు ఇక్కడ యువత కూడా పూర్తి మద్దతుగా నిలుస్తామని మాట ఇవ్వడం,అలాగే శంకరపట్నం మండలం మొత్తం ప్రచారం చేయడానికి యువత ముందుకు రావడం జరిగింది.జనార్ధన్ కు ఒక పెద కుటుంబం నుండి మోలంగూర్ ప్రభుత్వ పాఠశాల లో చదువుకుని,తెలంగాణ ఉద్యమం లో విద్యార్థి నాయకునిగా పోలీసుల లాటి దెబ్బలు తిని పోలీసు కేసులు అనుభవించి..

నిరుద్యోగిగా ఎన్నో సమస్యలు అనుభవించి. ఒక ప్రయివేట్ టీచర్ గా లెక్చరర్ గా కష్టాలు పడి ప్రస్తుతం జీఎస్టీ ప్రాక్టీషనర్. ఒక బిల్డర్ గా ఎదిగి రాణిస్తున్నారని, కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా దిగ్గజాల తో పోటీ పడడంతో దిగ్గజాలు ఆందోళనలో పడేలా చేస్తున్న యువనేత జనార్ధన్. 4 నెలల నుండి 4 జిల్లాలు తిరుగుతూ భారీ ఎత్తున యువత నీ తనవైపు తీప్పుకుంటున్నారని కరీంనగర్ లో పెద్ద ఎత్తున ర్యాలీ లు తీసి ముందంజలో ఉన్నారు. తన స్వంత గ్రామం లో మొలంగూర్ లో పట్టభద్రుల ను కలిసిన జనార్ధన్ కలిసి తనకి మొదటి 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరినట్లు ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కదిరే కొమురయ్య, దండు చిరు సాయికుమార్, గాజుల శ్రీకాంత్, చిరుత కిషోర్, గాజుల అరవింద్, గాజుల వినయ్, చీకట్ల నవీన్, కూర వివేక్ తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

# రామగిరి మండలంలో బిజెపి శ్రేణుల సంబరాలు



**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 9.**

ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అఖండ విజయం సాధించడంతో రామగిరి మండలంలో మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బాణాసంచలు పేల్చి మిఠాయిలు పంచుతూ విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠాన్ని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ కైవసం చేసుకుందని మూడేసి సార్లు అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ మరియు ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు నమ్మలేదని బిజెపి పార్టీకి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని ప్రజలందరూ నరేంద్ర మోడీ చేసే అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ మరియు ఆమ్ ఆద్మీ పార్టీలు చేసే స్కాంలను ప్రజలు గ్రహించి ఇప్పుడు ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతున్నారని రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా ఇదే జరుగుతుందని అన్నారు. బిజెపి పార్టీ మతాలకు వ్యతిరేకం కాదని దానికి ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయమే ఒక ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త కమలాకర్, కందుల రమేష్, సిరారపు వెంకటేష్, కందుల మహేష్, మునుగోటి రాకేష్, గసిరెడ్డి నాగరాజు, జక్కుల అజయ్, కలికోట రమణ చారి, చెల్కల ఆదిత్య మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగిరి మండలం నాయకులతో తన అభిమానాన్ని చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 9.**

ఎంత పెద్ద స్థానంలో ఉన్న రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో బిజీగా ఉన్న తనను నమ్ముకున్న నాయకులతో కార్యకర్తలతో రామగిరి మండల నాయకులతో ముచ్చటిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న తెలంగాణ ఐటి భారీ పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. అందుకే ఆయనను జనం మెచ్చిన నాయకుడు జననేత అని పిలుస్తారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివావాస్, తొట చంద్రయ్య, రామగిరి



మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపు, మాజి జెడ్పిటిసిలు గంట వెంకట రమణారెడ్డి, చొప్పరి సదానందం, మాజీ ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య, మాజి ఎంపీటీసీలు ముస్త్యాల శ్రీనివాస్, చిందం మహేష్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, ఐఎన్టియుసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుల సమస్యలపై శాసనమండలి చర్చిస్తా

## - గ్రామీణ వైద్యుల సమస్యలను చిత్త శుద్ధితో పరిష్కరించాలి...

- ఎంఎల్సీ తాతా మధుసూదన్...
- గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి...
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి...
- ప్రభుత్వ వైద్య పథకాలలో గ్రామీణ వైద్యులను భాగస్వాములు చేయాలి..
- జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు...












**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:–**

రాత్రనక పగలనక మారుమూల ప్రాంతాల ప్రజలకు గ్రామీణ వైద్యుల గుర్తింపు విషయంపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తానని ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అన్నారు. సేవా భావంతో వైద్యం చేసే గ్రామీణవైద్యుల సమస్యలను పాలకులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని క్రిష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహా సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా వ్యవహరించినవారు.., వ్యవహరిస్తున్నవారు సైతం గ్రామీణ వైద్యుల దగ్గరే వైద్యం చేయించుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలతో మమేకమై ఇంటికే వచ్చి వైద్య చేసే గ్రామీణ వైద్యులసమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. తమ సమస్యల సాధనకోసం కషిచేస్తున్న గ్రామీణ వైద్యులకు తమ అండదండలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జిలా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు పరిమితి దాటకుండా తమ పరిమితిని గుర్తెరిగి వైద్యం చేయాలని సూచించారు. కరోనా వంటి విషమ పరిస్థితుల సమయంలో గ్రామీణ వైద్యుల పాత్ర అమోఘమని, ఆ నాడు గ్రామీణ వైద్యులు సేవా భావంతో వ్యవహరించిన తీరు అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామీణ ప్రజలకు సేవలందించాలని కోరారు. గ్రామీణ వైద్యుల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు, అనుభవవైద్యుల సంఘాల సమాఖ్య (తెలంగాణ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నేడు జరిగిన జిల్లా మహాసభలో తొమ్మిది తీర్మానాలను ఆమోదించామని తెలిపారు. గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా గతంలో మధ్యలోనే ఆగిపోయిన గ్రామీణ వైద్యుల శిక్షణ కార్యక్రమాన్ని పున:ప్రారంభిస్తూ.. కొత్తవారికి కూడా అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అదే విధంగా శిక్షణ అనంతరం వెంటనే సర్టిఫికెట్లను జారీ చేయాలని కోరారు. ఇదివరికే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశంపై వినతి పత్రాన్ని సమర్పించామని గుర్తు చేస్తు శిక్షణ కోసం వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యులు కూడా ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావాలని సూచించారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యత్వం కలిగి గుర్తింపు కార్డు ఉన్నవారి సమస్యలనే పరిష్కరిస్తామని అన్నారు. గ్రామీణ వైద్యులకు చట్టభద్రత కల్పిస్తూ ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వామ్యం కల్పించాలని గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను నిలిపివేయాలని వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని గ్రామీణ వైద్యులందరికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఈ నెల 18న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహా సభకు గ్రామీణ వైద్యులు సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులపై ప్రభుత్వ దాడులను విరమించుకుని, వారి వైద్యానికి చట్టబద్ధత కల్పించే విధంగా గతంలో అమలుపరిచిన గ్రామీణ వైద్యుల శిక్షణ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసినవారికి ఇప్పటివరకు సర్టిఫికెట్లు జారీ చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈ సారి ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా శిక్షణకు బడ్జెట్ విడుదల చేస్తూ.., వెంటనే శిక్షణను ప్రారంభించి, ఆ వెంటనే సర్టిఫికెట్లను ప్రదానం చేయాలని సూచించారు. విజ్ఞాన దర్శిని చైర్మన్ రమేష్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యుల సమస్యలు, బాధ్యతలు, హక్కుల విషయంలో ఎలాంటి హేతుబద్ధతకు తావునివ్వకుండా పాలకుల వైఖరి వల్ల గ్రామీణ వైద్యులు దాడుతలను ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పిదాలవల్ల గ్రామీణ వైద్యులు శిక్ష అనుభవించాల్సిన దుస్థితి ఏర్పడిందని, దీన్ని తిప్పి కొట్టడానికి గ్రామీణ వైద్యులందరూ సంఘటితంగా తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులపై గాయకుడు అజయ్ పాడిన పాటల సీడీని, గ్రామీణ వైద్యుల క్యాలెండర్ ను ఎమ్మెల్సీ తాతా మధు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, బెల్లంకొండ మోహన్, వెంకటనారాయణ, శంకర్, లెక్కల నగేష్, రవిందర్, న్యాయవాది మేకల సుగుణారావు, టీఆర్ ఎస్ నాయకులు బెల్లం వేణు, Dr . పరుచూరి వెంకటేశ్వర్లు, dr. హర్షిత, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎ.వెంకటచారీ, ఎన్ మణికుమార్, జి. వెంకటరామయ్య, ఎన్. సుదర్శన్, ఐ.నాగరారు, బి.వెంకటేశ్వర్లు, టి.రాము, కె.రాములు, బి.క్రిష్ణముర్తి, ఎల్.శ్రీనివాసరావు, దొడ్డ పౌల్ రాజు, టి.జోషఫ్, ఎస్కే.వలి, బి.బాష్కర్, వెంకటరమణ, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు...

# ఎంపీ వద్దిరాజు డిమాండ్

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:–**







స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలునకు చట్టబద్ధత కల్పించేందుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఇందుకోసం బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులం పార్లమెంట్ లోపల,బయట రాజీలేని పోరాటం చేస్తామన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణ ప్రభుత్వం రెండు కూడా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు,చట్టసభలలో మహిళలకు,ఓబీసీలకు 33%రిజర్వేషన్స్ ప్రవేశపెట్టాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కట్టుబడి ఉన్నారని...ఈ మేరకు అసెంబ్లీ తీర్మానాలు చేయడాన్ని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే నివేదిక తప్పులతడకగా ఉందని,రీసర్వే వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రముఖులు, నాయకులు తెలంగాణ భవన్ లో ఆదివారం సమావేశమయ్యారు.ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బీసీల పట్ల కడుపునిండా ప్రేమ, సముచిత గౌరవం ఉన్న ఇంటి పార్టీ బీఆర్ఎస్ ను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# 40 ఏళ్లకు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 09**

జమ్మికుంట జడ్పీ హైస్కూలు పాఠశాలకు చెందిన 1983 84 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఈరోజు 5వ వార్షికోత్సవ వేదిక గురువులకు సన్మానాన్ని నిర్వహించారు విద్య నేర్పిన గురువులు విద్యాసాగర్, రాఘవులు శంకరయ్య లను స్వాగతించి సన్మానించారు ఈ సందర్భంగా బాల్యం నాటి జ్ఞాపకాలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు బాల్య మిత్రుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి 1983 84వ పదవ తరగతి బ్యాచ్ కు చెందిన ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు .ఈ సందర్భంగా మాజీ జెడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయమాట్లాడుతూ నేడు విద్యా విషయంలో తల్లిదండ్రుల విధానం మారిందన్నారు నాడు ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ పాఠశాలలో విద్యాభ్యాసం చేసేవారని నేడు కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసం చేయిస్తున్న పిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారన్నారు దీంతో బాల్యం నుంచే పిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారన్నారు. కుట్టిమికులు బంధువుల విషయంలో ప్రేమ , ఆప్యాయత పెరగాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి పలువు గురువులు లేవలేని స్థితిలో ఉండగా విద్యార్థులే వేదికపైకి తీసుకెళ్లారు . బాల్య మిత్రులు అపూర్వ కలయిక. 1983 84 బాల్య మిత్రుల సేవాసమితి ప్రతినిధులు సంపత్ రావు మంద వెంకటరెడ్డి కనుమల్ల గణపతి వట్టేపల్లి శ్రీనివాస్ గుండా సురేందర్ బత్తిని సాంబయ్య ఎదులాపురం నరేందర్ వట్టెపల్లి ప్రకాష్ మట్ట వాసుదేవ రెడ్డి గుడిమల్ల బలరాం రావికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం సర్కారీ దవాఖానలో అమన్ ఇస్లామిక్ సెంటర్ ఆద్వర్యంలో పండ్లు పంపిణీ.

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:–**





ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు శనివారం అమన్ ఇస్లామిక్ సెంటర్ ఆద్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.రాజకీయాలకు అతీతంగా, కుల, మత, దేశ బేధం లేకుండా తమ సంస్థ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అమాన్ ఇస్లామిక్ సెంటర్ సంస్థ వ్యవస్థాపకులు ముఫ్తీ ముజామిల్ ఖాస్మీ అన్నారు..శాంతి, శాంతి సందేశాలను వ్యాప్తి చేయడం, ప్రజల్లో పెరుగుతున్న విద్వేషాలను అంతం చేయడం, హిందువులు, ముస్లింల మధ్య ఐక్యత నెలకొల్పడం లక్ష్యంగా ఈ ఖేమత్ ఖల్? కార్యక్రమాన్ని అమలు చేసినట్లు తెలిపారు.అబ్దుల్ హకీమ్ ఫరూక్ సాహిబ్, మద్రాస్ లోని ఇతర మిత్రులతో పాటు, అమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ముఫ్తీ ముజామిల్, ఈప్రచారంలో పాల్గొన్న మద్దతు దారులందరికీ, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ...ప్రణవ్.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 9**

- గ్రామాల్లోని యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తాం.
- స్వయంగా ముఖ్యమంత్రి క్రీడాకారుడు.
- ఆర్.ఆర్. టోర్నమెంట్ నిర్వహుకులను అభినందిచిన ప్రణవ్..
- క్రీడాకారులకు బహుమతులు అందజేత.



గ్రామాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఆర్ఆర్ లాంటి క్రికెట్ టోర్నమెంట్ లు ఉపయోగపడతాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించి,బహుమతులను అందజేశారు.హెూరాహెూరీగా తలపడిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా కరీంనగర్ జట్టు,రన్నర్ గా హుజురాబాద్ జట్లు నిలిచాయి.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,యువకుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ మరెన్నో నిర్వహించాలని దానికి నా వంతు సహాయ,సహకారాలు అందజేస్తానని తెలిపారు.క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు మరింత ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు.టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ క్రీడకారున్ని ప్రణవ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన వారికే మా మద్దతు...!

### –టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ రహమాన్.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 9**

- జమ్మికుంటకు విచ్చేసిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వినతి.
- జమ్మికుంట : రానున్నటువంటి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయుల లెక్చరర్స్ సమస్యల ను పరిష్కరించినటువంటి వారికే మా మద్దతు ఉంటుందని టిపిటిఎల్ఏ అధ్యక్షులు రహమాన్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణానికి ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ విచ్చేసిన సందర్భంగా వారికి ప్రైవేటు ఉపాధ్యాయుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిలో భాగంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా, డబుల్ బెడ్ రూమ్ వసతి, ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పించాలని అటువంటి వారికే మా యొక్క మద్దతు ఉంటుందని ప్రసన్న హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. విషయాలను గమనించిన ప్రసన్న హరికృష్ణ సానుకూలంగా స్పందించి తనను గెలిపించినట్లయితే భవిష్యత్తులో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతుగ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సతీష్, ప్రధాన కార్యదర్శి చల్లూరి సదయ్య , ట్రెజరర్ ఆకుల పద్మ , మీడియా కన్వీనర్ మహమ్మద్ అంకూస్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ పాల్గొన్నారు.